వైఎస్ఆర్
# కడప వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
ఆదివారం 31 మే 2026




## రైతు పండుగ కార్యక్రమంను విజయవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప, మే 30 ప్రభాతవార్త:**

వ్యవసాయ రంగం లో ఆధునిక సాంకేతికతలు, నూతన ఆవిష్కరణలు, ఉద్యాన పంటల ప్రాధాన్యతపై రైతులకు అవగాహన కల్పించేందుకు జూన్ 12 వ తేదీ మరియు 13 వ తేదీలలో "రైతు పండుగ అగ్రి ఇన్నోవేషన్ హార్టికల్చర్ ఎక్స్పో 2026" కార్యక్రమాన్ని మేడా కన్వెన్షన్ సెంటర్ నందు ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. వై ఎస్ ఆర్ కడప జిల్లా లో "రైతు పండుగ అగ్రి ఇన్నోవేషన్ హార్టికల్చర్ ఎక్స్పో 2026" కార్యక్రమాన్ని 2026,జూన్ 12, 13 వ తేదీలలో రెండు రోజుల పాటు వ్యవసాయం మరియు ఉద్యానవన శాఖలకు సంబంధించిన ఆధునిక యంత్రాలు,సాంకేతిక పద్ధతులు,అధిక దిగుబడులు ఇచ్చే విత్తనాలు, సేంద్రియ వ్యవసాయం, డ్రిప్ స్ప్రింక్లర్ పద్ధతులు,విలువ ఆధారిత వ్యవసాయం,పంటల సంరక్షణ,మార్కెటింగ్ అవకాశాలు తదితర అంశాలపై ప్రత్యేక ప్రదర్శనలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడుతాయని తెలిపారు. అలాగే శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు మరియు ప్రగతిశీల రైతులతో ప్రత్యక్ష పరస్పర చర్చలు ఏర్పాటు చేయడం, రైతులు తమ సమస్యలను నిపుణులతో చర్చించి పరిష్కార సూచనలు పొంద వచ్చునని తెలిపారు. జిల్లాలోని రైతులు, రైతు సంఘాలు, యువ రైతులు, మహిళా రైతులు మరియు వ్యవసాయంపై ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనన్నారు.

### అంగరంగ వైభవంగా శనివారం

## అభిషేక పూజా కార్యక్రమాలు

**గోపవరం. మే 30. ప్రభాతవార్త.**



గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభంతో రెండవ శనివారం సందర్భంగా వేకువ జామునే స్వామి వారికి అభిషేకం, రాహుకాల హోమం,పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది,తదుపరి స్వామి అమ్మవారు అరటి పండ్లు పలు రకాల పుష్పలతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు,వచ్చిన భక్తులు మాట్లాడుతు స్వామి వారిని దర్శించుకోవడం వలన మాకు ఉన్న దీర్ఘ కాలిక చీడ,పీడ దోషాలు, నవగ్రహ దోషాలు ఏలినాటి శని దోషం, తొలగిపోతు ఉన్నాయి, తెలిపారు, స్వామి దర్శించుటకు జబర్దస్త్ కమిడియన్స్ పృధ్వి రాజు, ఋషి కుమార్ కుటుంబం సభ్యులతో వచ్చారు,పృథ్వి రాజు మాట్లాడుతా చాలా రోజుల నుంచి స్వామి వారిని దర్శించుకోవాలి అని అనుకుంటూ 4 లో

### పీఎం కేర్స్ పథకం" పిల్లలు

# ఆర్థికంగా స్వావలంబులు కావాలి





**కడప, మే 30 ప్రభాతవార్త :**

"పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం" లబ్ధిదారులు చిన్న వయసులోనే ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు అలవాట్లను అలవరచుకుని భవిష్యత్తుకు బలమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని లీడ్ బ్యాంకు మేనేజర్ జనార్ధనం సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని డిస్ట్రిక్ట్ రిసోర్స్ సెంటర్ ఫర్ చిల్డ్రన్ (డీఆర్‌సీసీ) హాల్‌లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారిత శాఖ ఆధ్వర్యంలో పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం లబ్ధిదారులకు ఫైనాన్షియల్ లిటరసీపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎల్డిఎం జనార్ధనం మాట్లాడుతూ, పీఎం కేర్స్ పథకం కింద లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతున్న వడ్డీ మొత్తాలను అవసరాలకు అనుగుణంగా వినియోగించడంతో పాటు కొంత మొత్తాన్ని పొదుపు చేయడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.ఆర్థిక నిర్వహణలో జాగ్రత్తలు పాటించడం ద్వారా స్వయం సమృద్ధిని సాధించవచ్చున్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (PMJJBY), ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (PMSBY) వంటి సామాజిక భద్రతా పథకాల ప్రయోజనాలను వివరించారు. తక్కువ ప్రీమియంతో అందుబాటులో ఉన్న ఈ బీమా పథకాలు కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తాయని చెప్పారు. కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ సుకాంత పాండా మాట్లాడుతూ బ్యాంకు అందిస్తున్న వివిధ సేవలు, పొదుపు పథకాలు, డిజిటల్ బ్యాంకింగ్ సౌకర్యాల గురించి వివరించారు. ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్ వీరప్రసాద్ డబ్బును సమర్థవంతంగా ఖర్చు చేయడం, పొదుపు చేయడం, సైబర్ నేరాల బారిన పడకుండా బ్యాంకు ఖాతాలు, మొబైల్ ఫోన్లలోని ఆర్థిక సమాచారాన్ని భద్రంగా ఉంచుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్‌టీఆర్ వైద్య సేవ జిల్లా మేనేజర్ రమేష్‌బాబు మాట్లాడుతూ ఎన్‌టీఆర్ వైద్య సేవ ద్వారా అందుతున్న వైద్య సేవలు, హెల్త్ కార్డుల వినియోగం, పథకం పరిధిలోని ఆసుపత్రుల గురించి వివరించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి సుభాష్ పథకం లబ్ధిదారులైన పిల్లలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి పి. రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం లబ్ధిదారులు, వారి సంరక్షకులు, సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు, డీసీపీయూ సిబ్బంది పాల్గొన్నారు.

### త్రాగునీటి కోసం

# రోడ్డుపై మహిళలు బైఠాయింపు



**సిద్ధవటం మే 30 ప్రభాతవార్త**

పది రోజులుగా నీరు రాకపోవడంతో త్రాగునీటి కోసం శనివారం మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. మండలంలోని భాకరాపేట సమీపంలోని 11వ ఏపీఎస్పీ బెటాలియన్ ఎదురుగా నివాసముంటున్న ప్రజలకు గత పది రోజులుగా త్రాగునీరు రావడం లేదు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడంతో వారు కడపబద్వేల్ ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసి రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత మహిళలు మాట్లాడుతూ తాము త్రాగునీరు సమస్యతో అవస్థలు పడుతున్నామన్నారు. నూతనంగా పైప్ లైన్ ఏర్పాటు చేయడంతో గత పది రోజులు నుండి త్రాగునీరు రావడం లేదన్నారు. సచివాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకునే దిక్కు లేదంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గురు ప్రసాద్ వివరణ కోరగా బెటాలియన్ ఎదురుగా నివాసం ఉంటున్న గృహ నివాసులు ప్రధాన మంచినీటి పైపుకు కనెక్షన్ పెట్టుకున్నారన్నారు. పాత పైప్ లైను తీసివేసి కొత్త పైపులైన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజు ఒక గంట పాటు మాత్రమే త్రాగునీరు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రధాన మంచినీటి పైపుకు కనెక్షన్ తీసుకోకూడదని దూర ప్రాంతాలకు నీటి కొరత ఏర్పడుతుందన్నారు. నూతనంగా పైప్ లైన్ ఏర్పాటు చేశామని త్రాగునీటి సమస్య పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు.

### సమాజానికి దిశానిర్దేశం చేసే

# టార్చిలైట్‌లా వార్తలు ఉండాలి

4వ పేజీలో

# రేపు పింఛన్ల పంపిణీ

**దువ్వూరు, మే 30, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. దువ్వూరు మండలంలో 7037 మంది వివిధ రకాల పెన్షన్ దారులు ఉన్నారని, వారికి 3 కోట్ల 29 లక్షల రూపాయలు నిధులు విడుదల చేశామన్నారు. వీటిని గ్రామ సచివాలయాల్లో పనిచేసే 132మంది సిబ్బంది పంపిణీ చేస్తారన్నారు. లబ్ధిదారులు ఇళ్ల వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని కోరారు.

### బద్వేల్ అభివృద్ధికి

## కమిషనర్ కృషి ప్రశంసనీయం

### మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**బద్వేలు అర్బన్ ,మే 30, ప్రభాతవార్త:**

బద్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ వి.వి. నరసింహారెడ్డి వ్యక్తిగత కారణాల రీత్యా సెలవుపై వెళ్లడం బాధాకరమని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కమిషనర్ నరసింహారెడ్డి హయాంలో పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలయ్యాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సరఫరా, పట్టణాభివృద్ధి వంటి అంశాల్లో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమని కొనియాడారు. ప్రజల పట్ల అంకితభావంతో పని చేసే అధికారులు చాలా అరుదుగా ఉంటారని పేర్కొన్న ఆయన, నరసింహారెడ్డి సేవలు బద్వేల్ ప్రజలకు చిరస్మరణీయమని అన్నారు. అనంతరం కమిషనర్ వి.వి. నరసింహారెడ్డిని ఘనంగా సన్మానించి, వారి సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. సెలవుల అనంతరం తిరిగి బద్వేల్ మున్సిపాలిటీలోనే విధులు చేపట్టి, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

## శివరామకృష్ణ నగర్‌లో పట్టపగలు చోరీ

### చోరీ జరిగిన తీరుపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**బద్వేల్, మే 30, ప్రభాతవార్త**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధవటం రోడ్డులో గల శివరామకృష్ణ నగర్ 5వ వీధిలో శనివారం పట్టపగలు చోరీ ఘటన చోటు చేసుకుంది. స్థానికంగా నివాసం ఉంటున్న బోవిల్ల నరసింహారెడ్డి వదిన సమయంలో ఈ చోరీ జరిగినట్లు తెలిసింది. సుమారు 16 తులాల బంగారం, రూ.1.85 లక్షల నగదు, వెండి వస్తువులను అపహరించినట్లు సమాచారం. ఘటన విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. చోరీ జరిగిన ఘటనపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తూ, పట్టపగలు చోరీ జరిగిన తీరును పరిశీలించి ఇది తెలిసిన వారి పని అయి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరుగుతున్నట్లు తెలిపారు.



## బడి పండగ కార్యక్రమం విజయవంతం



**పెండ్లిమర్రి, మే 30, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి మండలం సంజీవ్‌నగర్ మరియు కొత్త గంగిరెడ్డిపల్లి పాఠశాలలో శనివారం బడి పండగ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసీ చైర్మన్ మండల విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. కార్యక్రమం ద్వారా మండల ప్రాథమిక పాఠశాల కొత్త గంగిరెడ్డిపల్లి నందు ముగ్గురు విద్యార్థులు ఒకటో తరగతిలో ముగ్గురు విద్యార్థులు ప్రైవేటు పాఠశాల నుంచి అలాగే ఎంపీపీఎస్ సంజీవ్‌నగర్ పాఠశాలలో ఒకటో తరగతి నందు ఒక విద్యార్థి అలాగే ప్రైవేటు పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఈ పాఠశాలలో కొత్తగా చేర్పించడం జరిగింది. అందరి సహకారంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసీ చైర్మన్, మండల విద్యాశాఖ అధికారులు శ్రీమతి పి.సుజాత, బుక్కే గంగాధర్ నాయక్, ఉపాధ్యాయులు పాల్గొని కొత్త విద్యార్థుల చేరికలను ప్రోత్సహించారు.

## బ్రహ్మంగారి నివాస గృహ పున: నిర్మాణం..

**బ్రహ్మంగారిమఠం మే 30 ప్రభాతవార్త**

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి నివాస గృహ పున: నిర్మాణం కార్యక్రమం కోసం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం మఠాధిపతి శ్రీవీర ధర్మజ వెంకటాద్రి స్వా ముల వారి ఆదేశాల మేరకు తొలి దఫా నిధులను అందజేశారు. ఈ సం దర్భంగా మఠం మేనేజర్ ఈశ్వరయ్యాచారి, ఇంటెక్ సంస్థ ప్రతినిధి చిన్నప్ప రెడ్డి కలిసి నిధులు చెక్కును అందించారు. ఈ సందర్భంగా చిన్నప్ప రెడ్డి మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి చారిత్రక నివాస గృహ నిర్మాణం పనులను అత్యంత త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం భక్తుల సహకారంతో మరింత వైభవంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ మహోన్నతమ కార్యక్రమం భాగస్వాములు కావాలనుకునే భక్తులు తమ విరా ళాలను మఠం ప్రధాన అధికారిక అకౌంట్ నెంబర్ 600810008099555 UBINOCG7999 కి తమ విరాళం జమ చేయాలి అని మఠం తరపున విన్నవించారు.






## కార్మికుల కు పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం



ప్రొద్దుటూరు అర్బన్, మే 30, ప్రభాతవార్త

అసంఘటిత రంగ కార్మికులకు తమ పేర్లను ఈ శ్రామ్‌లో నమోదు చేసుకోవాలని, భవన నిర్మాణ కార్మికులైతే బివోసి వర్కర్ బోర్డ్ లో నమోదు చేసుకోవాలని రాబోవు రోజుల్లో కూటమి ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు పెద్ద పెద్ద వేస్తుందని స్థానిక స్వీపింగ్ మహిళా కార్మికులకు టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు చింతకుంట కుతుబుద్దీన్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా అవగాహన కల్పించారు. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మికులకు నూతన పాలసీ విధానం తెచ్చిందని,కావున అందరూ తప్పకుండా సీఎస్సి సెంటర్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి నాయకులు జహీర్, తేజ పాల్గొన్నారు.

# ఆలయాల వద్ద ఎవ్వరూ కాలక్షేపంగా కూర్చోరాదు

ఒంటిమిట్ట మే 30 ప్రభాతవార్త



ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఒంటిమిట్ట చెరువు కట్టపై ఉన్న కనకదుర్గమ్మ ఆలయం, వీరాంజనేయ స్వామి ఆలయం, కాశీ విశ్వేశ్వరాలయాలను, పరిసరాలను అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్ తన సిబ్బందితో కలసి శనివారం తనిఖీ చేయడం జరిగింది. ముందుగా ఆయన ఆలయాల పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన ఆలయాల వద్ద కాలక్షేపంగా కూర్చుని ఉన్న బాటసారిలతో మాట్లాడుతూ ఆలయాల వద్ద పెద్ద పెద్దగా అరుస్తూ పొద్దుపోని మాటలు మాట్లాడుకుంటూ కాలక్షేపంగా ఎక్కువసేపు ఎవరు కూర్చోకూడదని దర్శనార్థం ఆలయాలకు వస్తున్న భక్తులకు మహిళలకు తీవ్ర ఆటంకం కలిగించినట్లు అవుతుందని ఆధ్యాత్మిక భావనలు మనసు ప్రశాంతతకు భంగం కలిగించే అవకాశం ఉందని తెలియజేశాడు. గంటల ప్రకారం ఆలయాల వద్ద కూర్చోవడం ఎందుకన్నారు. ప్రస్తుతము ఒంటిమిట్టలో దొంగతనాలు దోపిడీలు ఎక్కువగా జరుగుతున్నాయని కొత్త వ్యక్తులు తిరుగుతున్నారని ఆలయాల వద్ద గుమి కూడినట్లయితే ఆ గుంపులో ఎవరు మంచి వారు ఎవరు చెడ్డవారు గుర్తించేందుకు కష్టమవుతుందన్నారు. జరగరానిది ఏమైనా జరిగినట్లయితే తప్పకుండా ఆలయ నిర్వహకులు బాధ్యత వహించాలని వారిపై శాఖా పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఆలయాల వద్ద కొత్త వ్యక్తులు తిరుగుతున్న, కాలక్షేపంగా కూర్చుని ఉన్న తప్పకుండా పోలీస్ వారికి తెలియజేయాలన్నారు. లేనిపక్షంలో జరిగే పరిణామాలకు తప్పకుండా సమస్యలు వస్తాయన్నారు. విచారణ నిమిత్తం ఆలయ నిర్వాహకులను అదుపులోకి తీసుకోవాల్సి వస్తుందన్నారు. లేని సమస్యలను కొని తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు. ఆలయాల వద్ద నిద్రించేందుకు వస్తున్న బాటసారుల గుర్తింపు కార్డులను నిర్వహకులు పరిశీలించి తీసుకోవాలన్నారు. ఏది ఏమైనప్పటికీ ఆలయాల వద్ద కాలక్షేపంగా ఎవరు ఉండకూడదని కేవలము స్వామి అమ్మవారి దర్శనాలకే ఆలయాలకు రావాలని ఆధ్యాత్మికతను కాపాడాల్సిన ఆవశ్యకత అందరి పైన ఎంతైనా ఉందన్నారు. ఆ విధంగా ఆలయ నిర్వాహకులు తగిన చర్యలు చేపట్టాలన్నారు.

### సుమనకుమారికి
# జాతీయ వాగ్దేవి పురస్కారం

నందలూరు, మే 30 ప్రభాతవార్త :



నందలూరు వాసి, ప్రముఖ నృత్య కళాకారిణి, రచయిత, కవయిత్రి, తెలుగు కళావేదిక అధ్యక్షురాలు డాక్టర్ కోడూరు సుమనకుమారి జాతీయ వాగ్దేవి పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ ఆహ్వాన పత్రికను పంపినట్లు ఆమె తెలిపారు. జూన్ 5న శ్రీకాళహస్తిలోని గంగా సదన్‌లో జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే కవి సమ్మేళనం, జాతీయ వాగ్దేవి పురస్కారాల ప్రదానోత్సవంలో ఆమెకు ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. సాహిత్యం, కళారంగాల్లో ఆమె చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించడం పట్ల నందలూరు సాహితీ, సాంస్కృతిక వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. నందలూరు కథానిలయం కార్యదర్శి అల్లం అశోక్‌కుమార్‌తో పాటు పలువురు కవులు, రచయితలు, సాహితీ ప్రియులు డాక్టర్ సుమనకుమారిని అభినందించారు.

### పెన్నానదిలో జేసీబీ యంత్రాలతో
# ఇసుక తవ్వకాలు



సిద్ధవటం మే 30 ప్రభాతవార్త

మండలంలోని మాచుపల్లి పెన్నానదిలో పట్టపగులే జేసీబీ యంత్రాలతో ఇసుక త్రవ్వకాలు కొనసాగిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ఈ సందర్బంగా శనివారం స్థానిక రైతులు మాట్లాడుతూ తమకు రెవిన్యూ అధికారులు అనుమతి ఇవ్వడంతోనే జేసీబీ యంత్రం పెట్టి ఇసుకను తరలిస్తున్నామని వారు తెలిపారన్నారు. ఇసుకను పొలాల్లోకి తోలుకోకుండా మాచుపల్లి పెన్నానది నుంచి కడపకు తీసుకెళ్లి ఇసుక విక్రయిస్తున్నారన్నారు. రెవిన్యూ అధికారులు ఇసుక విక్రయించేందుకు కూడా అనుమతి ఇస్తారా అని స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు పెన్నానదిలో భూగర్భ జలాలు అడగంటుతుండగా అధికారులు ఇసుక త్రవ్వకాలకు అనుమతి ఇవ్వడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక త్రవ్వకాల వల్ల సమీపంలోని భూములు కోతకు గురయ్యే అవకాశం ఉందని బోర్లలో నీటి శాతం అడగంటే అవకాశం ఉందని వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ ఆకుల తిరుమల బాబు ను వివరణ కోరగా కొందరు రైతులు అర్జీలు పెట్టడం వల్ల ఇసుకను పొలాలకు తోలుకునేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. అంతేగాని ఇసుకను తీసుకెళ్లి కడపలో విక్రయించుకోవడం నేరమన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఇకపై విఆర్ఓ పర్యవేక్షణలో ఇసుకకు అనుమతి ఇస్తామని తహసీల్దార్ తెలిపారు.

### వసతి గృహాలలో
## ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ చేపించడమైనది
### యూనిట్ ఆఫీసర్ డాక్టర్ ఇండ్ల సుబ్బరాయుడు



సిద్ధవటం మే 30 ప్రభాతవార్త

సిద్ధవటం మండలం పొన్నవోలు కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సిద్ధవటం గ్రామం నందలి ఎస్సి బాలుర బాలికల బిసి బాలుర బాలికల వసతి గృహం నందు వైద్యురాలు పి రంగలక్ష్మి ఆదేశాల మేరకు సిద్ధవటం సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఆల్ఫా సైఫర్ మెత్రిన్ 5!! ఏ సీఎం 10 లీటర్ల నీటిలో 250 గ్రాములు కలిపి ఐఆర్ఎస్ జనరల్ స్ప్రేయింగ్ చేయించడం జరిగినది ఈ జనరల్ స్ప్రేయింగ్ చేయించడం వలన వసతి గృహం నందులి దోమలు అభివృద్ధి చెందకుండా ఉంటాయని ఒకవేళ దోమలు ఉంటే అవి పక్షవాతం వచ్చి చనిపోతాయని ఈ స్ప్రేయింగ్ చేయించడం వలన వసతి గృహం నందు బాల బాలికలకు మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడు వాపు లాంటి జ్వరాల నుండి రక్షణ పొందవచ్చునని ఈ స్ప్రేయింగ్ చేయించడం జరిగినది ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనరసమ హెల్త్ సూపర్వైజర్స్ మోలాలి శారదాదేవి ఆరోగ్య కార్యకర్తలు అంజనమ్మ శారద హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య ఎమ్మెల్ హెచ్‌పి లోకేశ్వరి ఆశా కార్యకర్త ఓబులమ్మ వసతి గృహ సిబ్బంది సరస్వతి పాల్గొన్నారు.

### పాలనా వైఫల్యం చెందిన ప్రతిసారి
# డైవర్షన్ పాలిటిక్స్ చేయడం చంద్రబాబు నైజం
### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మే 30, ప్రభాతవార్త



రాష్ట్రంలో పాలనా వైఫల్యం చెందిన ప్రతిసారి డైవర్షన్ పాలిటిక్స్‌కు దిగడం సీఎం చంద్రబాబు నాయుడు నైజం అని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తిచేసుకున్న నేపథ్యంలో ప్రజా సమస్యలు, ఎన్నికల హామీల అమలులో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు జగన్‌పై అక్రమ కేసులు బనాయించే ప్రయత్నం చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్‌కు దిగుతున్నారని ధ్వజమెత్తారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 4, 8, 12 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన వెంటనే చంద్రబాబు నాయుడు మరో కొత్త కథనం అల్లి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమై రాజకీయ ప్రత్యర్థులపై కేసులు పెట్టడానికే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వ పెద్దలు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. లిక్కర్ స్కాం" పేరుతో పాత ఆరోపణలను మళ్లీ తెరపైకి తీసుకువచ్చి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. ఇటీవల కూటమి నాయకులు ఢిల్లీకి వెళ్లి కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలవడం కూడా రాజకీయ ఒత్తిడుల భాగమని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ వ్యక్తిగత సహాయకుడు కేవీఎన్‌ఆర్‌ను సిట్ అధికారులు విచారిస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, రూ.19 కోట్ల లావాదేవీలపై ప్రశ్నలు వస్తున్నాయని తెలిపారు. అలాగే చంద్రబాబు నాయుడు ఆస్తుల పెరుగుదలపై ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయని, దీనిపై పారదర్శకంగా సమగ్ర విచారణ జరగాలని రాచమల్లు డిమాండ్ చేశారు. మీడియా సంస్థల యజమానుల ఆస్తులపై కూడా దర్యాప్తు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. వైఎస్సార్ సీపీ ప్రజల సమస్యలపై పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. జగన్ గతంలో జైలు జీవితం అనుభవించినా ఏ పరిస్థితుల్లోనూ బెదిరే వ్యక్తి కాదని, ఇప్పుడూ అక్రమ కేసులకు భయపడరని ఆయన అన్నారు.

# జగన్ హయాంలో విద్యకు రాజకీయ రంగు
### లోకేష్ నాయకత్వంలో కార్పొరేట్ స్థాయికి చేరుకున్న ప్రభుత్వ పాఠశాలలు
### రామచంద్ర యాదవ్ వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధమని విమర్శ
### తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి



పులివెందుల, మే 30, ప్రభాతవార్త :

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ రాజకీయ రంగు పులుముకుని దెబ్బతిన్నదని, ప్రస్తుతం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చెందుతున్నాయని కడప జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పులివెందులలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఉత్తమ ఫలితాలను రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్రీకరించడం సరికాదన్నారు. బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో విద్యారంగం కంటే ప్రచార ఆర్భాటాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, విద్యార్థులకు అందించే బ్యాగులు, పుస్తకాలు, బూట్లపై అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేరు, చిత్రాలను ముద్రించి వ్యక్తిగత ప్రచారం చేసుకున్నారని ఆరోపించారు. అయితే టీడీపీ ప్రభుత్వం అలాంటి విధానాలను అనుసరించడం లేదని, విద్యా నాణ్యత పెంపు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపైనే దృష్టి సారిస్తోందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఆధునిక శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దే చర్యలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని, వాటిని రాజకీయ కోణంలో చూడడం సమంజసం కాదన్నారు. టీడీపీ హయాంలోనే బీసీల అభివృద్ధికి గణనీయమైన ప్రాధాన్యత లభించిందని, జగన్ హయాంలో మరియు ప్రస్తుత ప్రభుత్వ కాలంలో విద్యారంగంలో చోటుచేసుకున్న మార్పులను సమీక్షించిన తర్వాతే విమర్శలు చేయాలని రామచంద్ర యాదవ్‌కు సూచించారు. విద్యా రంగంపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే పుట్టపర్తి సాయిబాబా సంస్థలు అందిస్తున్న ఉచిత విద్యా విధానాలను ఆదర్శంగా తీసుకుని విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వంపై, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అమలు చేస్తున్న విధానాలపై ఆధారరహిత విమర్శలు చేస్తే తెలుగు యువత తరఫున తీవ్రంగా ప్రతిఘటిస్తామని విజయ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

## విజయవంతమైన ఉచిత రక్తదాన శిబిరం
### రక్తదానం సామాజిక అవసరం
### ఐవైఎం రాష్ట్ర అధ్యక్షులు కలీముల్లా ఖాన్



ప్రొద్దుటూరు మే 30 ప్రభాతవార్త

ఐవైఎం యువకులలో సామాజిక దృక్పథాన్ని పెంపొందించే సంస్థ యువకుల యొక్క శక్తి సామర్థ్యాలు ఉన్నత ఆశయాల కోసం వెచ్చించబడాలని దాని ద్వారా ఉన్నత సమాజం ఉనికిలోకి వస్తుందని ఐవైఎం రాష్ట్ర అధ్యక్షులు కలీముల్లా ఖాన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక జిన్నా రోడ్డు జమాతే ఇస్లామి కార్యాలయంలో ఐడియల్ యూత్ మూవ్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులలో సామాజిక సేవ దృక్పథాన్ని పెంపొందిస్తూ ఇలాంటి రక్తదాన శిబిరాలు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు చాలా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు సకాలంలో అవసరమైన రక్తమంధక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఇలాంటి సమయంలో రక్తదానం చేసి పరుల ప్రాణాలను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు చదువుకున్న వారిలోనూ రక్తదానం పట్ల కొన్ని అపోహలు ఉన్నాయని ఇలాంటి శిబిరాల వల్ల అపోహలు తొలగిపోతాయని వివరించారు జమాతే నగర అధ్యక్షులు మాట్లాడుతూ సమాజం పట్ల ఐవైఎం వంటి సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు నేటి యువత సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆయన కోరారు సురక్ష బ్లడ్ బ్యాంక్ సెంటర్ వారి ఆధ్వర్యంలో రక్తం సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవా సమితి అధ్యక్షులు అయూబ్ ఖాన్ ఐవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేపారి షఫీ, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, నగర అధ్యక్షులు జేబీవుల్లా, సభ్యులు ఆయాతుల్లా, యహ్యా, జలాల్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ నాగలక్ష్మి మృతి

ప్రొద్దుటూరు అర్బన్, మే 30, ప్రభాతవార్త :



గాంధీ రోడ్డులోని కాత్య నర్సింగ్ హోమ్ ఫౌండర్, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ నాగలక్ష్మి శనివారం ఉదయం తన స్వగృహంలో మృతి చెందారు. ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే పట్టణ వైద్య వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. దీర్ఘకాలంగా వైద్య సేవల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన డాక్టర్ నాగలక్ష్మి మరణంపై పలువురు వైద్యులు, స్థానిక ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తూ ఆమె సేవలను స్మరించుకున్నారు. డాక్టర్ నాగలక్ష్మి భౌతికదేహానికి వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన డాక్టర్ నాగలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె సేవలను గుర్తు చేసుకుంటూ వైద్యులు, సన్నిహితులు భావోద్వేగానికి లోనయ్యారు.

## నూతన బస్ స్టాండ్ బస్ షెల్టర్ ప్రారంభం



సుండుపల్లి,మే 30,ప్రభాతవార్త :

మండల ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న చప్పిడి బ్రదర్స్ మండల అభివృద్ధి పనుల్లో దూసుకు పోతున్నారు దీనిలో భాగంగా నూతన బస్ స్టాండ్ అతిథుల చేతుల మీదుగా ప్రారంభించారు. రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని మాట్లాడుతూ,ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తూ, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న యువ నాయకుడు చప్పిడి మహేష్ నాయుడు. ఆయన సేవా దృక్పథం యువతకు ఆదర్శం" అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు ఛైర్మన్ కేకే చౌదరి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బాలిశెట్టి హరిప్రసాద్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇన్‌చార్జ్ యల్లటూరి శ్రీనివాసరాజు, తానా మాజీ అధ్యక్షులు వేమన సతీష్, మదనపల్లి ఎమ్మెల్యే కుమారుడు జూనైద్ బాషా, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్‌ఖాన్ టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

### సమాజంలో ప్రతిభావంతులకు
# ప్రత్యేక గుర్తింపు
### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, మే 30 ప్రభాతవార్త :

సమాజంలో ప్రత్యేక ప్రతిభావంతులకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. పట్టణంలోని చిత్తూరు బస్టాండు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి భవన్‌లో ఓమెగా రెహబ్ పెడరేషన్ బెంగుళూరు వారి సహకారంతో మదనపల్లె ఫిజికల్ హ్యాండీక్యాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వికలాంగుల కోసం ఉచిత పరికరాల కోసం క్యాంపు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు మౌలాలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగులకు అవసరమైన కృత్రిమ కాలు, కృత్రిమ చెయి, వీల్‌ఛైర్స్, చంకకర్రలు తదితర వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో వైఖల్యంతో ఇబ్బంది పడుతున్న వికలాంగుల సహాయార్థంగా బెంగుళూరు వారు ముందుకు వచ్చి వారికి అవసరమైన సహాయ పరికరాల వివరాలను కొలతలను తీసుకొని ఉచితంగా అందజేయడం పట్ల వారిని అభినందించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మౌలాలి మాట్లాడుతూ దివ్యాంగులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలకు పరిష్కారం చూపడం కోసమే ఈ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి క్రిష్ణమూర్తి, డైరెక్టర్ సుబ్రమణ్యంరెడ్డి, డాక్టర్ దినేష్‌కుమార్, జనరల్‌సెక్రటరీ కవితారాణి, మాజీ కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల్లో
# నైపుణ్య వికాసమే లక్ష్యం
### సంస్థ వ్యవస్థాపకులు యాదగిరి

మదనపల్లె, మే 30 ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో నైపుణ్య వికాసమే లక్ష్యమని పినాక ప్రజాసాధికార సంస్థ ప్రధాన లక్ష్యమని సంస్థ వ్యవస్థాపకులు యాదగిరి తెలిపారు. శనివారం పట్టణంలోని జ్ఞానోదయ స్కూల్‌లో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను సందర్శించి విద్యార్థులకు ప్రత్యేక స్కిన్‌ట్రైనింగ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, ఆంగ్లభాష ప్రావీణ్యం, జీవిత నైపుణ్యాల పెంపుందించేందుకు 21రోజులు పాటు ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో విద్యార్థులకు ఉచిత భోజన వసతి కల్పించినట్లు తెలిపారు. గత ఆరేళ్ళుగా మదనపల్లె, తిరుపతి, పలమనేరు, నగిరి, అనంతపురం, దర్మవరం, నంద్యాల ప్రాంతాల్లో ప్రతి ఏడాది మే నెలలో విద్యార్థులకు ఉచిత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు వివిధ ప్రభుత్వ హోదాల్లో స్థిరపడ్డారన్నారు. అనంతరం మాజీ ఎంపిటిసి దంపతులు బెల్లే రెడ్డి ప్రసాద్, బెల్లే హరితలు యాదగిరిని శాలువతో సత్కరించారు. ఈకార్యక్రమంలో నాయకులు పరందామగౌడ, రాష్ట్ర కురబసంఘ డైరెక్టర్ వల్లిగట్ల వెంకటరమణ, క్రిష్ణప్ప, నరసింహులు, ప్రసాద్, లలితమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

### పిడుగుపాటుకు తల్లి మృతి
# కొడుకు పరిస్థితి విషమం..

యర్రగుంట్ల మే 30, ప్రభాతవార్త:



పిడుగుపాటుకు మహిళ మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం ఎర్రగుంట్ల మండల పరిధిలోగల చిలంకూరులో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్న సమయంలో ఇంటి ఆవరణం సమీపంలో పిడుగు పడి అంజనమ్మ (36) మృతి చెందింది. ఆమె కుమారుడు మహేశ్ (12) గాయపడ్డాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించినట్టు వారు పేర్కొన్నారు.

### వేణుగోపాలునికి
# స్నాపన తిరుమంజనం

చౌడేపల్లి, మే 30 ప్రభాతవార్త

స్థానిక రుక్మిణీ, సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారికి స్నాపన తిరుమంజనాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీనమాల్వార్ తిరు నక్షత్రం సందర్భంగా ఆలయ ప్రధానార్చకుడు వశిష్టాచార్యులచే ఉదయాన్నే స్వామి, అమ్మవార్లకు విశేషాభిషేకం, అలంకరణ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు నిర్వాహకులు పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

# సర్ సవరణలపై అప్రమత్తంగా ఉండాలి
### ఓటరు జాబితాయే గెలుపుకు తొలి అడుగు

మదనపల్లె, మే 30 ప్రభాతవార్త :

ఓట్ల సవరణ (ప్రత్యేక సమగ్ర సవరణ)లపై బిఎల్‌ఏలు అప్రతమత్తంగా ఉండాలని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రీజనల్‌కో-ఆర్డినేటర్, మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని సిఎస్ఐ జేసిఎం కళ్యాణ మండపంలో నియోజకవర్గ వైకాపాకు చెందిన బిఎల్‌ఏలకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత ప్రొజెక్టర్ల ద్వారా ఓటర్ల సవరణపై బిఎల్‌ఏలకు ప్రత్యేక అవగాహన నిర్వహించారు. ఓట్ల సవరణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గత ఎన్నికలలో 40శాతం ఓట్లు వచ్చినా కేవలం 11సీట్లు మాత్రమే పరిమితం అయ్యాయంటే ఎన్నికలు ఎలా జరిగాయో ఆలోచించాలన్నారు. మళ్ళీ అటువంటివి పునరావృతం కాకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ పట్ల బిఎల్‌ఏలు జాగ్రత్త పడాలన్నారు. అనర్హులను జాబితాలో చేర్చకుండా చూడాలన్నారు. సర్ పేరుతో చంద్రబాబునాయుడు కుట్రలకు పాల్పడే అవకాశం ఉంటుందని తెలిపారు. చంద్రబాబు కుట్రలను బిజెపి పెద్దలు సైతం ప్రశ్నించే పరిస్తితుల్లో లేరన్నారు. జిల్లా అధ్యక్షులు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి మాట్లాడుతూ సర్ అవగాహన సదస్సు రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి బూతు పరిధిలో పార్టీ మద్దతు దారులకు సంబంధించి ఒక్క ఓటు కూడా తొలగకుండా జాగ్రత్త పడాలన్నారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే సిఎం చేయడమే లక్ష్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, పార్టీ పరిశీలకులు అనీషాశ్రీనాద్‌రెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ మనూజారెడ్డి, వైస్ ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్ అజాం, నాయకులు బాబ్‌జాన్, ఉదయ్‌కుమార్, సిహెచ్.రామచంద్రారెడ్డి, మస్తాన్‌ఖాన్, వీఎస్.రెడ్డి, మయూరి రఘునాథ్‌రెడ్డి, గుండూర్లు రఫి, ఆవుల మల్లికార్జున ఆర్‌ఐ.రమణారెడ్డి, శారదారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, బిఎల్‌ఏలు పాల్గొన్నారు.

### పెంచిన పెట్రోల్,
# డీజల్ దరలు తగ్గించాలి
### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి

మదనపల్లె, మే 30 ప్రభాతవార్త :

పెంచిన పెట్రోల్, డీజల్ ధరలు తగ్గించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి డిమాండ్ చేశారు. శనివారం చిత్తూరుబస్టాండు ఆటోస్టాండ్ యూనియన్ కమిటీ సమావేశం ఎస్టీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మురళి మాట్లాడుతూ పెట్రోల్, డీజల్ ధరలు రోజూ పెరగడం వల్ల ఈ భారం పూర్తిగా ప్రజలపై, ఆటో డ్రైవర్లపై పడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం 15రోజుల వ్యవధిలో రూ.8లు పెంచిందని ఇతర రాష్ట్రాలతో పోల్చితే మన రాష్ట్రంలో మరింత ఎక్కువ ధర ఉందన్నారు. ఆటో ఫిటినెస్ సర్టిఫికెట్ కోసం మదనపల్లె నుండి రాయచోటి, చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంకు వెళ్ళి తీసుకోవాల్సి వస్తుందని దీంతో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా కేంద్రమైన మదనపల్లెలో ఫిటినెస్‌సర్టిఫికెట్ ఇచ్చే కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. పెంచిన పెట్రోల్, డీజల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మునిరెడ్డినాయక్, వెంకటరమణ, జయచంద్రా, గిరిబాబు,మల్లికార్జున, మంజునాథ్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కలువలతో లాభసాటి వ్యాపారం..



విజీ అభి

చాలామంది గృహిణులకు ఒక్కోసారి ఖాళీ సమయాన్ని వృథాచేస్తున్నామనే బాధ ఉంటుంది. అయితే కేరళకు చెందిన విజీ అభి ఖాళీ సమయంలో తన మనసుకు నచ్చిన తోట పని చేస్తోంది. వందల రకాల లిలీలను పెంచుతూ నెలకు రూ.లక్షకు పైగా ఆదాయాన్నీ అందుకుంటుందీ. ఎలానో తెలుసుకుందాం...

ఇంట్లో పని అవ్వగానే ఎప్పుడెవప్పుడు గార్డెన్‌లోకి వెళ్దామా అని ఎదురు చూస్తుంటుంది విజీ. తన గార్డెన్‌లోకి అడుగుపెట్టగానే రకరకాల రంగుల లిలీలు స్వాగతమిస్తాయి. ఫుల్‌టైం గార్డెనర్ కాకుముందు ఆమె అకౌంటెంట్‌గా పనిచేసేదట. అయితే పిల్లల ఆలనాపాలన చూసుకోవటం కోసం తన ఉద్యోగాన్ని వదిలేసింది. అయితే సొంతగా ఏదో ఒకటి చేయాలనే తపన తనలో ఉండేది. దాంతో ఎంతో ఇష్టమైన గార్డెనింగ్‌ను



ఎంచుకుంది. అందులో బొగైన్ విలియాలూ, ఆర్చిడ్లూ, గులాబీలనూ పెంచేది. అప్పుడు సామాజిక మాధ్యమాల్లో.. ఎంతోమందికి రకరకాల మొక్కలు కొనాలనే ఆసక్తి ఉందని గమనించి, వాటర్ ప్లాంట్స్‌ను పెంచుదామనుకుంది. ఇంటర్‌నెట్‌లో గార్డెనర్స్, ప్లాంటర్స్ సోషల్ మీడియా గ్రూపుల్లో చేరి మొక్కల పెంపకానికి సంబంధించిన మెలకువలు నేర్చుకుంది. అలా ఇంటర్నేషనల్ వాటర్ లిల్లీ అండ్ వాటర్ గార్డెనింగ్ సొసైటీలో చేరి, విదేశాల్లో ఉన్న గార్డెనర్ల సూచనలూ తీసుకునేది. ప్రస్తుతం వంద రకాలకు పైగా వాటర్ లిలీలను తన గార్డెన్‌లో పెంచడమే కాకుండా సొంతగా 'నింఫేయాశ్రీ' అనే కొత్త హైబ్రిడ్ రకాన్నీ ప్రపంచానికి పరిచయం చేసింది. మార్కెట్లో వాటర్ లిలీలకు ఉన్న డిమాండ్‌ను తెలుసుకున్న విజీ, వాటిని ఫేస్‌బుక్ ద్వారా విదేశాలకూ సరఫరా చేసేది. సీజన్లో అయితే నెలకు రూ.లక్షకు పైనే ఆదాయం వస్తోంది. 'ఇంట్లో కూర్చొని, నాకు నచ్చిన పనిచేసుకుంటూ ఆదాయాన్నీ పొందుతున్నా. అంతకంటే కావాల్సిందేముంది' అంటారు విజీ.

# ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అకాడమీలో చేరాలంటూ..



భార్యాభర్తలిద్దరి అభిరుచులు కలవడం చాలా అరుదు. అందులోనూ ఇద్దరి కెరీర్ ఒక్కటే అయినా..ఎక్కడో ఒక చోట అభిప్రాయ భేదాలు వస్తుంటాయి. కానీ అభిరుచులతో పాటు అభిప్రాయాలూ కలిస్తే అదే రాజమౌళి-రమా రాజమౌళి అను బంధం అవుతుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో 'ది మోస్ట్ వాంటెడ్ కాస్ట్యూమ్ డిజైనర్‌గా పేరు తెచ్చుకున్న రమ. మిసెస్ రాజమౌళిగానే కాదు. తనకంటూ ప్రత్యేకతను సృషించుకున్నారు. భర్త కలల ప్రాజెక్టుల్లో బాగమవుతూ ఆయన విజయాల్లో భాగం పంచుకుంటూ అసలు సిసలైన అర్ధాంగిగా పేరు తెచ్చుకున్నారు. ఇలాంటి ఆదర్శ దంపతులు ఇప్పుడు మరో ఘనతనూ కలిసే పంచుకన్నారు. ప్రతిష్టాత్మక ఆస్కార్ అకాడమీలో చేరాలంటూ ఈ ఏటి ఆహ్వానం అందుకున్నారు. కాస్ట్యూమ్ డిజైనర్ జాబితాలో రమ, దర్శకుల కేటగిరీలో రాజమౌళికి ఈ అరుదైన గౌరవం దక్కింది. ఈ నేపథ్యంలో రాజమౌళి జీవన సహచరిగా, కాస్ట్యూమ్ డిజైనర్‌గా.. తన అనుభవాల్ని ఇలా నెమరువేస్తున్నారు రమా రాజమౌళి.

**కాస్ట్యూమ్ డిజైనర్ అవ్వాలనుకోలేదు....** కాస్ట్యూమ్ డిజైనింగ్..పెళ్లయ్యాకే ఈ మాట తొలిసారి విన్నా. నేనెప్పుడూ ఫలానా కెరీర్లో సెటిలవ్వాలని అనుకోలేదు. నాకు అంత పెద్ద పెద్ద ఆశలు, ఆశయాలు కూడాలేవు. గృహిణిగా ఉంటే చాలనుకునేదాన్ని. పెళ్లయ్యాక నందితో కలిసి షూటింగ్స్‌కి వెళ్లేదాన్ని. సెట్స్‌లో కూర్చున్నప్పుడు నటీనటుల దుస్తుల విషయంలో చిన్న చిన్న సలహాలిస్తుండేదాన్ని. అవి నందికి బాగా నచ్చేవి. స్టూడెంట్ నం.1 సినిమా కోసం కాస్ట్యూమ్స్ షాపింగ్‌కి నేనూ వెళ్లాను. అందులోని నటీనటుల పాత్రలకు సన్నివేశాల్ని బట్టి అవి సూటవుతాయి. ఇవి బాగుంటాయి అని చెప్పేదాన్ని అలా కాస్ట్యూమ్ ఎంపికపై నాకు తెలియకుండానే ఇష్టం పెరిగింది. ఈ క్రమంలో నంది కూడా నన్ను ప్రోత్సహించేవాడు. కాస్ట్యూమ్ డిజైనింగ్ చాలా ఈజీ అని వెన్నుతట్టేవాడు. ఆపై 'సింహాద్రి' సినిమా కాస్ట్యూమ్స్ విషయంలో మరింత ఎక్కువగా ఇన్వాల్వ్ అయ్యాను అయితే నేను పూర్తి స్థాయి కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేసిన తొలి చిత్రం 'సై' చిన్నప్పట్నుంచి నేను అమర్‌చిత్ర కథ పుస్తకాలు ఎక్కువగా చదివేదాన్ని. అందులోని చిత్రాలు, పాత్రలు ధరించే దుస్తులు నన్నెంతగానో ఆకర్షించేవి. వీటి స్ఫూర్తితోనే 'మగధీర'లో కొన్ని కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. ఇక నేను డిజైన్ చేస్తూ పాత్రలన్నింటిలోకెల్లా నాకు నచ్చింది శివగామి కాస్ట్యూమ్సే!

**చీరే నా కాస్ట్యూమ్!....** సినిమాకు కాస్ట్యూమ్స్ డిజైన్ చేసేటప్పుడు పాత్ర, పాత్ర చేస్తున్న వ్యక్తి, ఈ నేపథ్యం.. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొనే కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తుంటా. చేసే పనిని ఎంజాయ్ చేయడం నా కిష్టం. అంతేకానీ ఒత్తిడిగా ఫీలవ్వను. ఆపై ఇతరుల మాటలూ పట్టించుకోను ఇక చాలా మంది నన్నో ప్రశ్న అడుగుతుంటారు. ఇన్ని విభిన్న కాస్ట్యూమ్స్ డిజైన్ చేసే మీకు ఇష్టమైన కాస్ట్యూమ్ ఏంటి? అని! నాకు చీరలంటే చాలా ఇష్టం. ఏ చిన్న సందర్భమైనా చీరకట్టుకే ప్రాధాన్యమిస్తాను.

**బులితెర పైనా! ...** చాలామంది నేను కాస్ట్యూమ్ డిజైనర్‌గానే తెలుసు. కానీ నటనలోనూ నాకు ప్రవేశం ఉందని తెలిసిన వాళ్లు చాలా తక్కువమంది ఉంటారు. నటిగా నాకు ఆ అవకాశం ఇచ్చింది 'అమృతం' సీరియల్ ఇందులో ఒక ఎపిసోడ్‌లో న్యూస్ రీడర్‌గా కనిపిస్తా. మరో ఎపిసోడ్‌లో నాకు ఇష్టమైన గృహిణి పాత్రలో నటించా. భార్య భర్తలంటే మనసులే



కాదు. అభిరుచులు, అభిప్రాయాలూ కలిసినప్పుడు అది అందమైన బంధంగా మారుతుందనేది నా నమ్మకం. చాలమంది మా ఇద్దరి మధ్య ఓ పెద్ద ప్రేమకథ ఉందనుకుంటారు. కానీ అలాంటిదేదీ లేదు. మా లవ్‌స్టోరీ చాలా సింపుల్. కీరవాణి కజిన్ రాజమౌళి. నా సోదరి వల్లితో కీరవాణి పెళ్లి జరిగింది. అప్పుడే రాజమౌళికి, నాకు పరిచయం ఏర్పడింది. మాది తొలి చూపు ప్రేమ కాదు. ఎన్నో ఏళ్లుగా మా మధ్య ఉన్న పరిచయమే మమ్మల్ని ఒక్కటి చేసింది. నేను స్ట్రాంగ్ ఉమన్‌ని! మా అమ్మ సింగిల్ మదర్. నేను, వల్లి చిన్నతనంలో ఉన్నప్పుడే మా నాన్న పోయారు. మమ్మల్ని పెంచడానికి తనెంతో కష్టపడింది. తను జీవితానికి ఎదురీదడం చూసి మేమూ స్ఫూర్తి పొందాం. మమ్మల్నీ ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ఉండేలా పెంచింది. ఇలా అమ్మ ధైర్యం, దృఢత్వమే మా ఇద్దరికీ వచ్చాయి. కాస్ట్యూమ్ డిజైనర్‌గా కెరీర్‌కి ఎంత ప్రాధాన్యమిస్తానో.. ఇల్లాలిగా, భార్యగా, తల్లిగా ఉండడానికీ అంతే ఇష్టపడతా!

# తమలపాకు పండింది..



**అమ్మాయి అరచేయి..** ఎర్రగాపండి కనిపిస్తోంటే ఎంత అందమో కదా! వేడుకలప్పుడు చేతిపై ఆ అందం లేకపోతే బోసిపోయినట్లే అనిపిస్తుంది. కానీ అస్తమానం గోరింటాకేకావాలంటే చాలామందికి కష్టమే. అయితే తమలపాకు తెచ్చేసుకోండి. దానితోనూ అరచేత ఎర్రదనం పండించుకోవచ్చు.

ఎలాగంటే తాజా తమలపాకులు ఓ పది తీసుకుని, కాడలు తీసేయండి. వాటికి అరస్పూను చొప్పున పసుపు, సున్నం కలిపి, మెత్తగా మిక్సీ పట్టండి. నీళ్లు కలపొద్దు, నిల్వ ఉన్న ఆకుల్నీ వాడొద్దు. తరవాత రసాన్ని వడకట్టి, బాగా ఎర్రగా ఉన్న కుంకుమ కలుపుకోవాలి. ఆ మిశ్రమంతో చేతిపై నచ్చిన డిజైను



వేసు కోండి. ఆరిన తరువాత కడిగేసి చూసు కోండి. అచ్చమైన గోరిం టాకు లాగే పండుతుంది. మొత్తం ప్రక్రియకు ఎక్కువ సమయం

# గోధుమ మిఠాయి

**కావలసినవి :** గోధుమపిండి-ఒకటిన్నర కప్పు, పాలపొడి-కప్పు, నెయ్యి-టేబుల్‌స్పూన్, వేడి పాలు-ముప్పావు కప్పు, బేకింగ్ పౌడర్- అర చెంచా, నూనె-వేయించేందుకు సరిపడా, పంచదార-2 కప్పులు, యాలకులు-3, జీడిపప్పు,



బాదం, పిస్తా పలుకులు-పావు కప్పు.

**తయారీ :** వెడలానపటి గిన్నెలో గోధుమ పిండి, పాలపొడి, బేకింగ్ పౌడర్ వేసి, వేడి పాలతో కలపాలి. బాగా కలిపి, పిండి మెత్తగా అయ్యిందనుకున్నాక మందమైన చపాతీలా ఒత్తుకోవాలి. సీసా మూత సాయంతో చిన్న చిన్న వృత్తాల్లా కట్ చేయాలి. వీటిని కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చే వరకూ వేయించాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో పంచదార, యాలకులు, రెండు కప్పుల నీళ్ల పోసి.. రెండు నిమిషాలు మరిగించి దించాలి. వేగిన సర్కిల్స్‌ను ఈ పాకంలో వేసి, రెండు గంటలు నాననివ్వాలి. వాటి మీద డ్రైఫ్రూట్స్ పలుకులు చల్లితే సరి రుచికరమైన గోధుమ మిఠాయి రెడీ.

# బర్నవుట్ అవుతున్నారా ?

**ఆఫీసు వర్క్ చేస్తున్నప్పుడు ఆకస్మాత్తుగా మధ్యలో పని ఆపేయాలనిపిస్తుంది. రొటీన్‌గా అనిపించి తీవ్ర ఒత్తిడికి లోనవుతుంది. దీన్నే బర్నవుట్ అంటున్నారు నిపుణులు. ఇందులోంచి బయటపడే మార్గాలను సూచిస్తున్నారు.**

ప్రస్తుతం పనిలో వేగాన్ని పెంచుకోవడం అనివార్యమైంది.



పోటీ కూడా పెరిగింది. అయితే ఈ వేగానికి అతిచేరువలోనే బర్నవుట్ పొంచి ఉంటుంది. ఈ రెండింటి మధ్య సన్నని గీత ఉంటుంది. మొత్తం పనిని వేగంగా పూర్తిచేయాలని ప్రయత్నిస్తూ, తెలియకుండానే మెదడుకు ఒత్తిడి కలిగిస్తాం. పనిలో ఇలా కాస్తంత కూడా విరామం లేకుండా నిరంతరం వేగంగా కొనసాగించుకుంటూ పోతే క్రమేపీ అది అలసట. ఒత్తిడికి దారి తీస్తుంది. దీంతో పనిపై నిర్లిప్తత మొదలవుతుంది. అశ్రద్ధచేస్తే ఈ స్థితి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది.

**విభజించాలి:** విధుల్లో భాగంగా ఉత్పాదకత పెరిగేలా జాగ్రత్త పడుతూనే ప్రాముఖ్యతను బట్టి పనులను విభజించగలిగే నైపుణ్యాలను పెంచుకోవాలి. ఇతరులు చేయగలిగేవాటిని వారికే అప్పగించాలి. వాటిని పర్యవేక్షిస్తే పనిభారం తగ్గుతుంది. మానసిక ఒత్తిడి దూరమవుతుంది.

**తక్షణం కాకపోతే..** కొన్ని పనులు ముఖ్యమైనవే అయినా.. వెంటనే చేయాల్సిన అవసరం ఉండదు. దీర్ఘకాలిక లక్ష్యాలు కోసం పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులుంటాయి. వీటిని వ్యూహాత్మకంగా, ప్రణాళికా బద్ధంగా చేయాలి. దీనికంటూ రోజూ కొంత సమయాన్ని కేటా యించు కోవాలి. ప్రశాంతంగా పూర్తి చేసే పనుల్లో సత్ఫలితా లుంటాయి.

**ప్రతిరోజూ ..** ఆఫీసుకు రాగానే ఆ రోజు చేయాల్సిన పనులను అత్యవసరం, అవసరం అంటూ విభజించు కోవాలి. వాటిని ప్రణాళికమేరకు

# పిల్లలు బొమ్మలు వేస్తున్నారా!

**అక్షరాలు రాకపోయినా పిల్లలు బొమ్మలు గీయడం, రంగులు వేయడం వంటివి ఎంచక్కా చేసేస్తారు.** ప్రీస్కూల్లోనే వీళ్లకి ఇవి పరిచయం అవుతున్నాయి. అంటే పెన్సిల్ ఎంతముఖ్యమో రంగు పెన్సిళ్లే, క్రేయాన్లూ అంతే అవసరమనేగా! మనమేమో. అరెరే ఎంత చక్కగా బొమ్మలు గీస్తున్నారో, ఎంత ముచ్చటగా రంగులద్దుతున్నారో అని పెద్ద పెద్ద కలరింగ్ బాక్సులు కొని తెచ్చేస్తాం. వాళ్లేమో



అన్నింటినీ కలగాపులగం చేస్తారు. అంతటితో ఆగుతారా? ఎంత ఖర్చు పెట్టి కొన్నవైనా వాళ్లకి కొద్దిరోజుల్లోనే బోర్ కొట్టేస్తాయి. వాటిని విరిచేయడం, పడేయడం సరేసరి. ఇక్కడ రంగు లేకపోయినా మళ్లీ బాక్సు అంతా కొనాల్సిందే ఆ పాత వాటిని వేయడానికి మళ్లీ ఓ డబ్బా వెతకాలి. ఎందు కొచ్చిన శ్రమ ఇదంతా? పైగా డబ్బులూ వృథా వీటన్నింటికీ 'మినీ'సే ఉపాయం. ఏం లేదండీ.. కలర్ పెన్సిళ్లు, క్రేయాన్స్ చిట్టి సైజుల్లో దొరుకుతాయి. వాటిని తెచ్చేయండి. ఇవైతే చక్కగా డబ్బాల్లోనూ వస్తాయి. పనయ్యాక



వాళ్లే దానిలో సర్దుకుంటారు. ఖర్చూ తక్కువే కాబట్టి, పోగొట్టినా, బోర్ కొట్టాయన్నా కొనడానికి మనకీ ఇబ్బంది అనిపించదు ఏమంటారు?

# దానాలు ఫలించాలంటే..



**దానం ఓ మహోత్తర కార్యం.** నువ్వు ఏ దానం అయినా చేయి కాని కుటుంబ అవసరాలు, నీ జీవితానికి సంబంధించినవి తీర్చుకుని దానం చేయి. అలా కాకుండ కొంత మంది మాకు దానం చేస్తే పుణ్యం వస్తుంది. మేము స్వర్గ సుఖాలు పొందవచ్చని మూఢంగా దానాలు చేస్తుంటారు. కుటుంబంలో కొడుకులు కావొచ్చు. కూతుర్లు కావొచ్చు వాళ్ల అవసరలకు కొంత మంది, వాళ్లు అనారోగ్యంగా ఉన్నా ఖర్చు పెట్టరు. వేలకు, వేలు వివిధ సంస్థలకు డబ్బు దానం చేస్తుంటారు. అది వారి సొంత డబ్బు అయినా ఎంతో కొంత కుటుంబ అవసరాలకు ఉంచుకుని దానం చేస్తే బాగుంటుంది. ఇది కొంత మందికి నచ్చదు. అందుకే హతమార్చడం చేస్తున్నారు. ఉదాహరణకు ఓ ముదుసలికి నెల, నెల ప్రభుత్వ పింఛను వస్తుంది. ఆవిడను కొడుకు,కోడలు తరిమివేశారు. కూతురు ఇంటికి వచ్చినా ఆమె చేసే దానాలకు అంతులేదు కూతురు అనారోగ్యంగా ఉన్నా, ఏమి పట్టనట్లుగా డబ్బు దానం చేస్తుడటం ఆమె మూర్ఖత్వం. అట్టి దానాలు ఎప్పటికి ఫలించవు. వీళ్లేమో మేము దానాలు చేశాం మాకు పుణ్యం వస్తుంది అనుకుంటారు. నిజానికి వారు పాపం మూట గట్టుకుంటారు. మా డబ్బు పేదలకు చేరుతుంది కదా అనుకుంటారు. కానీ నీకు అన్ని సమాకూర్చే నీ వాళ్లకు నీవు ఏమి ఖర్చు పెట్టవు. నేను అంత చేశాను, ఇంత చేశాను అని వాళ్లకు మనసులో ఉండొచ్చు కాని ఏవి నీకు మంచి జరగదు. అవసాన దశలో నీవు నీ కుటుంబ సభ్యులు, వాళ్ళ రోగాలకు డబ్బు ఖర్చు పెడితే అదే నీకు పుణ్యం. నువ్వు చేసేది దానం అయినా, ఆ దానంలో నీ వాళ్లు కూడ ఉన్నారు. నీ వాళ్లకు ఖర్చు పెడితే ఆ పన్నులకు పెట్టినట్లే. ఇప్పటికైనా ఎవరైనా డబ్బు దానం చేయాలిసివస్తే ముందు కుటుంబ అవసరాలు, తర్వాత దానలు చేస్తే అనంత ఫలితం వస్తుంది. భగవంతుడు కూడ వున్న దానిలో కొంచెం నాకు ఇస్తే నీకు పుణ్యం కలుగుతుంది అని మన పురాణ గ్రంధాలలో, వివిధ మత గ్రంధాలలో కూడ ఉంది. మొత్తానికి వున్న దానిలో దానంచేస్తే కలిగే ప్రయోజనాలు ఎన్నో.

# ఇవి పంచుకుంటున్నారా..

**ఆపాదమస్తకం అందంగా మెరిసిపోవలని అందరికీ ఉంటుంది. అందుకోసం మేకప్‌ను కూడా ఆశ్రయిస్తూ ఉంటాం. ఈ క్రమంలో కొందరు మేకప్ ఉత్పత్తులు అందులో ఉపయోగించే బ్రష్‌లను సైతం ఇతరులతో పంచుకొంటూ ఉంటారు. మీరూ అంతేనా? అయితే జాగ్రత్త! అలా చేయడం వల్ల చర్మానికి హాని కలిగే అవకాశాలు చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు. మరి, సౌందర్య సంరక్షణలో భాగంగా ఏయే ఉత్పత్తులను ఇతరులతో పంచుకోకూడదో తెలుసుకుందామా..**




స్నేహితులు లేదా బంధువుల్లో ఎవరివైనా లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్/ మేకప్ నరబష్.. ఇలా ఏది కనిపించకపోయినా వెంటనే పక్కనున్న వాళ్లు ఇదిగో.. నాది తీసుకో అంటూ అందించడం లేదంటే మనమే వాళ్లను అడగడం సర్వసాధారణమే. అయితే ఆ క్షణానికి అందంగా కనిపించడానికి అది ఉపయోగ పడినా ముందు ముందు మాత్రం సౌందర్యపరంగా చాలా నష్టాలే ఎదుర్కోవాల్సి రావచ్చు. అందుకే సౌందర్య సంరక్షణలో భాగంగా కొన్ని ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.

**పౌడర్ రూపంలో ఉంటే...** మేకప్‌లో ఉపయోగించే ఫౌండేషన్, ఐ షాడో.. వంటివి కొన్ని పౌడర్ రూపంలో కూడా ఉంటాయి. అయితే వీటిని ఒకరి కంటే ఎక్కువమంది చేతితో తాకినా లేదా బ్రష్‌తో అప్లై చేసుకున్నా అందులో బ్యాక్టీరియా చేరే అవకాశాలు ఎక్కువ. ఫలితంగా మొటిమలు రావడం, చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు దరిచేరడం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి పౌడర్ రూపంలో ఉన్న ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.



**లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్:..** చాలామంది రంగు బాగుందనో లేక మంచి లుక్ ఇస్తుందనో ఇతరుల లిప్‌స్టిక్/ లిప్‌గ్లాస్ ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఇతరులవి మనం ఉపయోగించడం వల్ల వాటిపై ఉన్న బ్యాక్టీరియా మన అధరాల పైకి చేరే అవకాశాలు లేకపోలేవు. అలాగే మన అధరాలపై ఉన్న తేమలో ఉండే బ్యాక్టీరియా కూడా వాటికి తోడై పెదాలకు హాని కలిగించవచ్చు. కాబట్టి ఇవి కూడా ఎవరివి వారూ ఉపయోగించుకోవడం శ్రేయస్కరం.

**కళ్ల సంబంధిత ఉత్పత్తులు.....** ఐ షాడో, మస్కారా, ఐ లైనర్.. వంటి ఐ మేకప్ ఉత్పత్తులను చాలా జాగ్రత్తగా ఉపయోగించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఇతరుల ఐ మేకప్ ఉత్పత్తులు ఉపయోగించేటప్పుడు వారికి ఏమైనా కళ్ల సంబంధిత ఇన్ఫెక్షన్లు ఉంటే అవి మనకు కూడా వచ్చే అవకాశాలు లేకపోలేవు. అలాగే ఆ ఉత్పత్తుల్లోని బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రబడడం, నీళ్లు కారడం, మండడం.. వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి.



**మూతలు ఉండేవి..** కొన్ని రకాల క్రీమ్‌లు, పౌడర్లు మూతలు ఉండే చిన్న చిన్న సీసాల్లో లభ్యమవుతుంటాయి. వీటిని కూడా ఇతరులతో పంచుకోకూడదు. అలా షేర్ చేసుకోవడం వల్ల వారు ఉపయోగించినప్పుడు వారి చేతుల్లో ఉండే హానికారక బ్యాక్టీరియా ఈ ఉత్పత్తుల్లోకి చేరుతుంది. అవి మనం వాడడం వల్ల మన చర్మానికి కూడా నష్టం వాటిల్లుతుంది.


**మేకప్ బ్రష్‌లు...** మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను కూడా ఇతరులతో పంచుకోకూడదు. ఇతరులు వాటిని ఉపయోగించినప్పుడు వారి చర్మం మీద ఉండే బ్యాక్టీరియా, క్రిములు వంటివి మేకప్ ఉత్పత్తుల్లోకే కాదు. వాటిని తిరిగి మనం ఉపయోగించినప్పుడు మన చర్మం మీదకు కూడా చేరతాయి. కాబట్టి మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడంతో పాటు ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.



ఇవి కూడా.. లిక్విడ్ ఫౌండేషన్, లిక్విడ్ ఐ లైనర్, క్రీమ్ రూపంలో ఉండే ఉత్పత్తులు, నెయిల్‌పాలిష్, హెయిర్ బ్రష్‌లు, క్లెన్సింగ్‌కి ఉపయోగించే స్పాంజ్‌లు మేకప్ వేసుకోవడానికి వాడే పఫ్‌లు, ఐ లాష్ కర్లర్, ట్వీజర్స్, ప్లక్కర్స్, లిప్‌బామ్, స్నానానికి ఉపయోగించే ఉత్పత్తులు, సాధనాలు.. మొదలైనవన్నీ ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.

# ఆ అపోహ వద్దు !

**అందానికి ప్రాధాన్యం** ఇచ్చేవారిలో అమ్మాయిలే ముందుంటారు కదా! దానికోసం చేయని డైటింగులు, శారీరక వ్యాయామాలుండవు. అంతేకాదు, వారు బరువు పెరగకుండా ఉండేందుకు ఆహారాన్ని చాలవరకు పరిమితం చేసుకుంటారు. ఎంత బరువు తగ్గినా ఇంకా పెరిగిపోతున్నామనే భయం వీరిని వెంటాడుతుందట. దీనివల్ల తరవాత వారికి తినాలని ఆసక్తి కొద్దీ తిన్నా పొట్ట కుంచించుకుపోయి, ఆహారం కాస్త ఎక్కువైనా వాంతులు అవుతుంటాయి. నెమ్మదిగా ఇదే వ్యాధిలా కూడా మారుతుంది.దీనినే



అనోరెక్సియా అంటారు. ఈ లక్షణం ఉన్నవారు ఎంత బరువు తగ్గినా ఇంకా పెరిగిపోతున్నామనే భయం వీరిని వెంటాడుతుందట. అయితే ఈ లక్షణాలు, టీనేజీ అమ్మాయిల్లోనూ, ముప్పైల్లోపు స్త్రీలలోనూ ఎక్కువగా కనిపిస్తుంది. దీనివల్ల పోషకాహారలోపానికి గురవ్వడమే కాకుండా, మెదడు, గుండె, మూత్రపిండాలతో సహా శరీరంలో ప్రతి అవయవం దెబ్బతినే ప్రమాదం ఉందట. దీనిని అదుపు చేయాలంటే మాత్రం వైద్యుల్ని సంప్రదించి ఆహార నియమాల్లో మార్పులు తప్పనిసరి అంటున్నారు నిపుణులు. కాబట్టి అమ్మాయిలు ముందు మనం ఆరోగ్యంగా ఉంటేనే ఎన్ని జాగ్రత్తలు అయినా పాటించవచ్చు.

